RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 464 గురువారం 12 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## ఉత్కంఠకు తెర

**కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు**

**వివేక్‌కు గనులు, ఉపాధి కల్పన**

**అడ్లూరికి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం**

**వాకిటికి పశుసంవర్ధకం, యువజన, క్రీడలు**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**ప్రస్తుత మంత్రుల శాఖల్లో మార్పులు లేవు**

**నేడు బాధ్యతల స్వీకరణ**



ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలు ఖరారయ్యాయి. గడ్డం వివేక్ వెంకటస్వామికి గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి పశు సంవర్ధకంతోపాటు.. యువజన, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమంతోపాటు.. ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖలను కేటాయించారు. ఈ మేరకు బుధవారం రాత్రి ప్రభుత్వం జీవో-131ని విడుదల చేసింది.

2

## చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని సర్కార్

**పంచాయతీ నిర్వహణను గాలికొదిలేసిన ప్రభుత్వం**

**నిధులు లేమితో మురికి కూపాలుగా గ్రామాలు**

**ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్న పంచాయితీ కార్యదర్శులు**

**మాజీ మంత్రి హరీష్‌రావు**



రాష్ట్రంలో చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని దిగజార్చారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు విమర్శించారు. పెట్రోల్ పంపు వాళ్ళు డీజిల్ ఉద్దెరకు పోయడం లేదని, అప్పు పుడుతలేదని, సెక్రటరీలు ట్రాక్టర్ తాళాలను అధికారులకు అప్పగించే పరిస్థితికి తెచ్చారని మండిపడ్డారు. ఏడాదిన్నరగా నిధులు ఇవ్వకుంటే గ్రామ పాలన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.

2



## రేషనలైజేషన్ లొల్లి

### ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పెంచేందుకు ఉపాధ్యాయుల 'బడి బాట'

13లోపు టీచర్ల సర్దుబాటుకు విద్యాశాఖ ఆదేశాలు

ఉత్తర్వులపై ఉపాధ్యాయ సంఘాల్లో వ్యతిరేకత

సర్దుబాటు ప్రక్రియ వాయిదా వేయాలి: పీఆర్టీయూ

బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. తమ కృషితో ప్రవేశాలు చాలవరకు పెరుగుతాయని ఆశాభావంతో ఉన్నారు. పలు గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు బడులకు పంపబోమని తీర్మానాలు సైతం చేయించారు. విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం 60 మంది విద్యార్థులుంటే ఇద్దరు ఉపాధ్యాయులు సరిపోతారు. ఇది ఆచరణలో అసాధ్యమని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఒకటి నుంచి ఐదోతరగతి వరకు మొత్తం 18 సబ్జెక్టులను ఇద్దరు ఎలా బోధిస్తారని, విద్యార్థులకు న్యాయం ఎలా జరుగుతుందని ఉపాధ్యాయవర్గాలు వాదిస్తున్నాయి.

**మెదక్, జూన్ 11,** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకోవాలని, ఇది జూన్ 13వ తేదీ లోపు పూర్తి చేయాలని విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులపై ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బడుల్లో ఏటా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఈ ఏడాది ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ సమయంలో సర్దుబాటు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కోల్పోతామని చెబుతున్నారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని, కనీసం జూన్ 30 వరకు వచ్చిన ప్రవేశాల ఆధారంగా సర్దుబాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. మొదటి ప్రాధాన్యం పంచాయతీ పరిధి, తర్వాత స్కూల్ కాంప్లెక్స్, ఆ తర్వాత మండలం, అనంతరం జిల్లా పరిధిలో సర్దుబాటు చేసుకోవచ్చు. వీటితో పాటు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాలనే నిబంధనలున్నాయి. పరస్పర బదిలీలకు

మిగతా 2లో

## సిగరేట్ తాగితే... వెయ్యి ఫైన్

**21 ఏళ్లు కన్న తక్కువ వయసు వారికి పొగాకు అమ్మడం నేరం**

**సవరణ బిల్లు 2021కు రాష్ట్రపతి ఆమోదం**



2

బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్ తాగితే రూ.1000 జరిమానా విధించనుంది ఝార్ఖండ్ ప్రభుత్వం. సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై ఝార్ఖండ్ సవరణ బిల్లు 2021కు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదం తెలిపడంతో ఈ మేరకు రాజ్ భవన్ సెక్రటేరియట్ ప్రకటన విడుదల చేసింది.


## కుంభమేళాలో తొక్కిసలాట జరగలేదా..

### సీఎం యోగి రాజీనామా చేశారా..?

**తొక్కిసలాట ఘటన ప్రమాదవశాత్తూ జరిగింది**

**తమ నాయకులు ఇప్పటికే క్షమాపణలు చెప్పారు**

**బెంగళూరు ఘటనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**



**ఢిల్లీ: జూన్ 11,**

—ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తాజాగా స్పందించారు. ఇది కేవలం ప్రమాదమేనని , ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఇలాంటి ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయని చెప్పారు. 'కుంభమేళా సమయంలో జరిగిన తొక్కిసలాటకు ఎవరైనా

మిగతా 2లో



## ప్రజాప్రతినిధుల ఇళ్లలో ఈడీ సోదాలు

కాంగ్రెస్ ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యేల ఇళ్లలో ఈడీ సోదాలు వాల్మీకి కుంభకోణంతో ముడిపడిన మనీ లాండరింగ్ కేసులో కర్ణాటకలోని బళ్లారికి చెందిన కాంగ్రెస్ ఎంపీ తుకారాంతోపాటు ఆ పార్టీకి చెందిన మరో ముగ్గురు ఎమ్మెల్యేల నివాసాలలో బుధవారం ఈడీ సోదాలు నిర్వహించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.


2

## సర్కార్ బడుల్లో ప్రీప్రైమరీ తరగతులు

**ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ**

**ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు**

2



## 2027కి రెండు ఎయిర్‌పోర్టులు

### రాష్ట్ర వైమానికి రంగంలో సరికొత్త శకం పౌర విమానాశ్రయాలకు కేంద్రం అనుమతి

### నిధులు సమకూర్చుతున్న పాలక ప్రభుత్వాలు ఏడాది చివర్లో టెండర్లకు ఆహ్వానం

**అదిలాబాద్ జూన్ 11,** తెలంగాణలో వైమానిక రంగం అభివృద్ధి చెందనుంది. వరంగల్‌లోని మామునూరు, ఆదిలాబాద్‌లోని శాంతినగర్‌లో రెండు విమానాశ్రయాలు 2027 నాటికి అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది చివరిలో టెండర్లు ఆహ్వానించనున్నారు. మామునూరు విమానాశ్రయానికి కేంద్రం అనుమతి లభించింది. ఆదిలాబాద్‌లో పౌర విమానాశ్రయానికి వాయుసేన గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రెండు విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూరుస్తున్నాయి. దీనితో ఆర్థికాభివృద్ధి, పర్యాటకరంగం అభివృద్ధి చెందుతాయి. తెలంగాణ రాష్ట్రం వైమానిక రంగంలో సరికొత్త శకానికి నాంది పలుకుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన మేరకు.. వరంగల్ శివారులోని మామునూరు, ఆదిలాబాద్ శివారులోని శాంతినగర్‌లో రెండు కీలక

మిగతా 2లో





## హైకోర్టులో మళ్లీ పిటీషన్లు

**గ్రూప్-1 అంశంపై హైకోర్టులో విచారణ**

**ఈనెల 30వ తేదీకి వాయిదా**

**నియామకాలు ఆలస్యమైతే అభ్యర్థులు నష్టపోతారు: టీజీపీఎస్సీ**

2

# “నాకు ప్రాణాపాయం ఉంది.. కాపాడండి “

## హుస్నాబాద్ పోలీసులకు ఓ రైతు ఫిర్యాదు

హుస్నాబాద్, జూన్ 11 : తనపై పెట్రోల్ చల్లి దాడికి యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఓ రైతు హుస్నాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలలోకి వెళితే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరపల్లె నివాసి దొంతరవేని వెంకటయ్య ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం దొంతరవేని హరీష్, కాశ బోయిన మురళి అనే వ్యక్తులు తన ఇంటి స్థలాన్ని సుమారు గజం వరకు ఆక్రమించి హద్దులను తొలగించి, చెట్లను నరికి వేశారని నేను అడ్డుకోబోతే నాతో గొడవ పడి మాపై పెట్రోల్ చల్లినారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. వారిపై తనకు ప్రాణాపాయం ఉందని తనపై దాడికి యత్నించిన ఆ ఇద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ పోలీసులను వేడుకుంటూ ఈ నెల 9వ తేదీన వెంకటయ్య ఫిర్యాదు చేశారు.

## కుంభమేళాలో తొక్కిసలాట జరగలేదా...

రాజీనామా చేశారా..అక్కడ లక్షలాది మంది పుణ్య స్నానాలు చేశారు. మృతదేహాలు తేలడం చూశాం. అంతేకాదు, కొవిడ్ సమయంలో కూడా చాలా మంది మరణించారు. వీటికి బాధ్యత వహిస్తూ యోగి (యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశిస్తూ) రాజీనామా చేశారా.. అని ఖర్గే ప్రశ్నించారు. ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగి ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. కానీ ఇది ప్రమాదవశాత్తూ జరిగిందని, ఈ ఘటనపై తమ నాయకులు ఇప్పటికే క్షమాపణలు కూడా చెప్పారని ఖర్గే చెప్పుకొచ్చారు.కాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఇటీవలే ఇదే తరహా వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ‘ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇంతకంటే దారుణమైనవి చోటుచేసుకున్నాయి. కుంభమేళాలోనూ తొక్కిసలాట జరిగింది. 50-60 మంది చనిపోయారు. నేను ఘటనను సమర్థించడం లేదు. జరిగిందంతే’ అని మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు.కాగా, పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం గత బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది.

## కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లలో ఈడీ సోదాలు

బెంగళూరు: వాల్మీకి కుంభకోణంతో ముడిపడిన మనీ లాండరింగ్ కేసులో కర్ణాటకలోని బళ్లారికి చెందిన కాంగ్రెస్ ఎంపీ తుకారాంతోపాటు ఆ పార్టీకి చెందిన మరో ముగ్గురు ఎమ్మెల్యేల నివాసాలలో బుధవారం ఈడీ సోదాలు నిర్వహించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. బళ్లారిలోని ఐదు నివాస ప్రాంగణాలు, బెంగళూరు నగరంలోని మూడు ప్రాంగణాలలో సోదాలు నిర్వహించినట్లు వారు చెప్పారు. తుకారాంతోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నారా భరత్ రెడ్డి(బళ్లారి నగరం), జేఎన్ గణేశ్ (కంప్లీ), ఎన్‌టీ శ్రీనివాస్(కుడ్లిగి) నివాసాలలో సోదాలు జరిగినట్లు వారు తెలిపారు.

## వీడిన ఉత్కంఠ

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డితో సిఎస్ రామకృష్ణారావు బుధవారం రాత్రి సమావేశమయ్యారు. మంత్రులకు శాఖల కేటాయింపునకు సంబంధించి సిఎస్‌కు సిఎం రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలోనే సిఎం ఆదేశాల మేరకు జిఎడి కొత్తగా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన ముగ్గురికి శాఖలను కేటాయించింది. అందులో భాగంగా గడ్డం వివేక్ వెంకటస్వామికి మైనింగ్, కార్మికశాఖలను, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలను, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక శాఖ, క్రీడలు, యువజన శాఖలను కేటాయిస్తూ ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

శాఖల కేటాయింపు జరిగిన నేపథ్యంలో కొత్త మంత్రులు నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లుగా తెలిసింది. ఈ మేరకు సెక్రటేరియట్‌లోని వారి చాంబర్లను సాధారణ పరిపాలన శాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు.

## సర్కార్ బడుల్లో ప్రీప్రైమరీ తరగతులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా ప్రైవేట్ స్కూళ్లలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. చిన్నారులకు 3 ఏళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని, దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ప్రైమరీ ఎడ్యుకేషన్?ను ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 అకాడమిక్? ఇయర్?కు సంబంధించి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది.

# స్కూళ్లలో రేషనలైజేషన్ లొల్లి

మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశమివ్వొద్దు. ఈ ప్రక్రియలో గత యూడైస్ వివరాలను ప్రాతిపదికగా తీసుకోనున్నారు. 10 మందిలోపు విద్యార్థులున్న పాఠశాలకు ఒకరు, 60లోపు ఇద్దరు, 90లోపు ముగ్గురు, 120లోపు నలుగురు, 150వరకు ఐదుగురు, 200లోపు విద్యార్థులుంటే ఆరుగురు ఉపాధ్యాయులుండాలని, 200 దాటిన తర్వాత ప్రతి 40మందికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రవేశాలు పెంచేందుకు కసరత్తు...

ఈ ఏడాది బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. తమ కృషితో ప్రవేశాలు చాలవరకు పెరుగుతాయని ఆశాభావంతో ఉన్నారు. పలు గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు బడులకు పంపబోమని తీర్మానాలు సైతం చేయించారు. విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం 60 మంది విద్యా ర్థులుంటే ఇద్దరు ఉపాధ్యాయులు సరిపోతారు. ఇది ఆచరణలో అసాధ్యమని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఒకటి నుంచి ఐదోతరగతి వరకు మొత్తం 18 సబ్జెక్టులను ఇద్దరు ఎలా బోధిస్తారని, విద్యార్థులకు న్యాయం ఎలా జరుగుతుందని ఉపాధ్యాయవర్గాలు వాదిస్తున్నాయి. బోధనతో పాటు అనేక రిపోర్టులు, నివేదికలు సిద్ధం చేయాల్సి ఉంటుందని, వాటికే ఒకరు సరిపోతున్నారని చెబుతున్నారు.విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో పదోన్నతులు, బదిలీలు, నూతన డీఎస్సీతో పాటు 2008 అభ్యర్థులను తాత్కాలిక ప్రాతి పదికన తీసుకోవడంతో సర్దుబాటు ఆవశ్యకత అంతగా లేకపోవచ్చనే వాదన ఉంది.

సర్దుబాటు ప్రక్రియ వాయిదా వేయాలి...

సుంకరి కృష్ణ, పీఆర్టీయూ మెదక్ జిల్లాఅధ్యక్షుడు

ప్రభుత్వం ఇచ్చిన సర్దుబాటు ఉత్తర్వులు జూన్ నెలాఖరు వరకు వాయిదా వేయాలి. వేసవి సెలవుల్లో జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాం. ఫలితంగా ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.జూన్ 18 వరకు బడిబాటలో నూతన ప్రవేశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నాం. జూన్ చివరి వరకు ఎన్రోల్మెంట్ ఆధారంగా చేసుకుని సర్దుబాటు ప్రక్రియ చేపడితే ఫలితం ఉంటుంది.

సర్దుబాటు చేస్తాం...

ప్రభుత్వం ఇచ్చిన సర్దుబాటు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. అయితే ఉపాధ్యాయ సంఘాల నుండి విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో బడిబాట కార్యక్రమం పూర్తవగానే విద్యార్థుల సంఖ్యను బట్టి సర్దుబాటు చేస్తాం. విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ఈనెలాఖరు వరకు విద్యార్థుల సంఖ్యను బట్టి సర్దుబాటు చేసే అవకాశం ఉంది.

# 2027 నాటికి రెండు విమానశ్రయాలు

విమానాశ్రయాలు 2027 చివరికల్లా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ మహత్తర ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన టెండర్లను ఈ ఏడాది చివరిలో ఆహ్వానించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం శంషాబాద్ విమానాశ్రయం మాత్రమే అందుబాటులో ఉన్న నేపథ్యంలో.. ఈ రెండు కొత్త ఎయిర్‌పోర్టులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, వాణిజ్య కార్యకలాపాలకు, పర్యాటక రంగానికి గణనీయమైన ఊపునివ్వనున్నాయి.వరంగల్‌లోని మామునూరు ప్రాంతానికి ఒక సుదీర్ఘ వైమానిక చరిత్ర ఉంది. నిజాం కాలంలో.. 1930లోనే నిర్మించబడిన ఈ విమానాశ్రయం 1981 వరకు సేవలందించింది. దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం, మామునూరు ఎయిర్‌పోర్టు విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమైంది. 2023 జూలై 31న రాష్ట్ర మంత్రివర్గం ఈ కొత్త ఎయిర్‌పోర్టుకు అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దీనిని బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కూడా పచ్చజెండా ఊపింది. విమానాశ్రయం పరిధిలో ఇప్పటికే 696 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, విస్తరణకు అవసరమైన అదనపు 253 ఎకరాల భూసేకరణకు తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్లను కేటాయించి, పనులను వేగవంతం చేస్తోంది.విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక మరియు డిజైన్లను సిద్ధం చేయాలని రోడ్లు, భవనాల శాఖ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (కి లేఖ రాసింది. ఉడాన్ పథకం కింద ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించడం, దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. ఇది అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణతో పాటు, దక్షిణ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల ప్రజలకు కూడా ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి.ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటు కల కూడా చాలా కాలంగా ఉంది. స్వాతంత్ర్యానికి ముందే, 1930లో, నిజాం కాలంలోనే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం అవసరమని స్థానికులు దీర్ఘకాలంగా కోరుతున్నారు. వారి ఆకాంక్షలను నెరవేరుస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదిలాబాద్‌లో పౌర విమానాశ్రయానికి అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు భారత వాయుసేన (ఎంఈ) నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించిందని ఇటీవల రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో సిగరేట్ తాగితే వెయ్యి ఫైన్..

ఢిల్లీ: బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్ తాగితే రూ.1000 జరిమానా విధించనుంది ఝార్ఖండ్ ప్రభుత్వం. సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై ఝార్ఖండ్ సవరణ బిల్లు 2021కు రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ ఆమోదం తెలిపడంతో ఈ మేరకు రాజ్ భవన్ సెక్రటేరియట్ ప్రకటన విడుదల చేసింది. ఈ సవరణ బిల్లును ఆమోదానికి ముందు రాష్ట్రంలో బహిరంగ ప్రదేశంలో సిగరెట్లు తాగితే రూ. 200 జరిమానా విధించే నిబంధన ఉంది. అయితే ప్రస్తుతం ఇది ఐదు రెట్లు పెరిగి రూ. 1000 చేరుకుంది. ఈ సవరణను బిల్లును హేమంత్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం అసెంబ్లీలో ఆమోదించింది. ఈ సవరణ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో అప్పటి ఎజేఎస్‌యూ ఎమ్మెల్యే లంబోదర్ మహతో సవరణ ప్రతిపాదన ద్వారా బహిరంగ ప్రదేశంలో సిగరెట్లు తాగితే జరిమానా మొత్తాన్ని రూ.1000 నుంచి రూ. 10,000కి పెంచాలని డిమాండ్ చేశారు. అయితే 21 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారికి పొగాకును అమ్మడం నేరమని చెప్పారు. అయితే ఈ బిల్లును ఝారండ్ ప్రభుత్వం ఆమోదించడానికి ఓ నెల ముందు మంత్రివర్గం రాష్ట్రంలో హుక్కా బార్లను నిషేధించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా కట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని సర్కార్

హైదరాబాద్: రాష్ట్రంలో చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని దిగజార్చారని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు విమర్శించారు. పెట్రోల్ పంపు వాళ్ళు డీజిల్ ఉద్దెరకు పోయడం లేదని, అప్పు పుడుతలేదని, సెక్రటరీలు ట్రాక్టర్ తాళాలను అధికారులకు అప్పగించే పరిస్థితికి తెచ్చారని మండిపడ్డారు. ఏడాదిన్నరగా నిధులు ఇవ్వకుంటే గ్రామ పాలన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి చేతగానితనం పంచాయతీ అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి శాపంగా మారుతున్నదని అన్నారు. కెసిఆర్ గ్రామ పంచాయతీలను దేశం గర్వించే దిశగా తీర్చిదిద్దితే, రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల పంచాయతీలు కునారిల్లుతున్నాయని పేర్కొన్నారు. పంచాయతీల సంఖ్యను 12,941కి చేర్చి, ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణను కెసిఆర్ నిలిపారని తెలిపారు. నిధులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటుపడిందని, నెల నెలా నిధులు విడుదల చేయకుండా నిర్వహణను గాలికి వదిలి వేయడంతో గ్రామాలు మురికి కూపాలుగా మారాయని ఆరోపించారు. చివరకు ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొందని, కొన్ని చోట్ల అధికారులు మూలకు పెట్టగా, మరికొన్ని చోట్ల వారం, మూడు రోజులకు ఒకసారి నడుపుతున్నారని, అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. సొంత జేబు నుంచి డబ్బులు ఖర్చు చెయ్యలేక, ఆ ఆర్థిక భారాన్ని మోయలేక పంచాయతీ కార్యార్శులు మూకుమ్మడిగా సెలవులు పెట్టే దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలన గాలికి వదిలేసి ముగ్గురు మంత్రులకు పోర్టు ఫోలియోలు కేటాయించేందుకు మూడురోజులుగా సిఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో తీష్ట వేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వెంటనే నిధులు విడుదల చేయాలని, పాడై పోతున్న గ్రామ పంచాయతీ వ్యవస్థను తిరిగి గాడిన పెట్టాలని హరీష్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హైకోర్టులో మళ్లీ పిటిషన్లు

రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టులో 4 పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్? సెంటర్ల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. కాగా గత నెలలోనే ఈ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి ప్రధాన పరీక్ష(మెయిన్స్) నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు.అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం చేయించామని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపికైన అభ్యర్థులు నష్టపోతారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వాదనలు విన్న హైకోర్టు గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయొచ్చని ఆదేశించింది.

గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని : టీజీపీఎస్సీ గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన 4 అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లను దాఖలు చేశారు. ఈరోజు విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేసేందుకు టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపికైనటువంటి అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30వ తేదీన పూర్తి స్థాయి వాదనలు వింటామని హైకోర్టు స్పష్టం చేసింది.

# కేసీఆర్ కిమద్దతుగా కత్తి కార్తీక గౌడ్

-కత్తి కార్తీక గౌడ్
-కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్ తరాల కోసం
-కాళేశ్వరం ఓ సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టు
-భారత్‌లోనే అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు అంటూ అమెరికా పత్రిక వాషింగ్టన్ పోస్ట్ కొనియాడరు
-తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రూపకర్త, రాష్ట్ర ఏర్పాటు లో చావును ముద్దాడిన నాయకుడు కేసీఆర్
-శ్రీరాముడి లా కేసీఆర్ మచ్చ లేకుండా నిలిచిపోతారు
-కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్ తరాల కోసం కేసీఆర్ దూరదృష్టి
-కాంగ్రెస్ పతనానికి నాంది దుష్ట పాలనకు అంతం ఆరంభమైంది
-రైతన్నల ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోతుంది













మనప్రజాప్రతినిధి// హైదరాబాద్,జూన్11 :కాళేశ్వరం ప్రాజెక్టుపై పి సి ఘోష్ కమిషన్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో, తెలంగాణకు జీవనదిగా నిలిచిన ఈ ప్రాజెక్టును రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ కించపరుస్తున్న విషయంలో నిరసనగా మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కిమద్దతుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ హైదరాబాద్‌లోని బీ ఆర్ కె భవన్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ రైతుల భవిష్యత్తు కోసం కేసీఆర్ గ తీసుకున్న దీర్ఘదృష్టి నిర్ణయానికి మద్దతుగా తన స్థానం స్పష్టంగా ప్రకటించారు.ఈ నిరసనలో భాగంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్ తరాల కోసం కేసీఆర్ దూరదృష్టి అని, కాళేశ్వరం ఓ సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టు' అని వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేందర్‌సింగ్ కితాబు ఇచ్చారు అని చెప్పుకొచ్చారు.అలాగే కాళేశ్వరాన్ని ఇంజినీరింగ్ మార్వెల్‌గా పొగుడుతూ డిస్కవరీ చానెల్ ఓ డాక్యుమెంటరీనే ప్రసారం చేసింది అని కాళేశ్వరం భారత్‌లోనే అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు అంటూ అమెరికా పత్రిక వాషింగ్టన్ పోస్ట్ కొనియాడరుఅని తెలియజేశారు. ఇలా ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఇంజినీరింగ్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తలు,పత్రికలు మన కాళేశ్వరాన్ని వేనోళ్ల ప్రశంసించాయి అని అన్నారు. కాళేశ్వరం ఓ అద్భుతమని సుప్రీంకోర్టే ఇటీవల వ్యాఖ్యానించింది అనిఅయినా,కాళేశ్వరం పై బురదజల్లేందుకు కాంగ్రెస్ పెద్దలు చేయని విషప్రచారంలేదు అని అన్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్టును పొగుడుతూ ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' పలు విశ్లేషణలు చేసింది అని, కాళేశ్వరం ఓ అద్భుత ఇంజినీరింగ్ సాహసమంటూ కొనియాడింది అని అన్నారు.అలాగే అమెరికాలోని కొలరాడో ఎత్తిపోతల ప్రాజెక్టు, ఈజిప్టు గ్రేట్ మ్యాన్ మేడ్ రివర్ ఎత్తిపోతల ప్రాజెక్టులను తలదన్నే రీతిలో కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నదంటూ ప్రశంసల వర్షం కురిపించరు అని తెలియజేశారు.తెలంగాణ అభివృద్ధి చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్ట్, రాష్ట్రానికి నీటివనరుల పరంగా వరద అని నిలిచింది అని అన్నారు. ఈ విప్లవాత్మకమైన ప్రాజెక్ట్ రూపకల్పనలో, నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) దూరదృష్టి, నాయకత్వ నైపుణ్యం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోంది అని అన్నారుఈ ప్రాజెక్ట్ ద్వారా 16 జిల్లాలకు పైగా సాగునీరు అందించి, లక్షలాది ఎకరాలకు జీవనం పోసింది అని నీటి ఎద్దడి వలన చెరువులు ఖాళీగా ఉండే రోజుల నుంచి, ఏడాది పొడవునా సాగు సాధ్యమయ్యే స్థాయికి చేరుకోవడంలో క కేసీఆర్ పాలన కీలక పాత్ర పోషించింది అని తెలియజేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద పంపింగ్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందిందని,సుమారు 45 లక్షల ఎకరాల సాగునీటి లబ్ధి చేకూరిందని,ఎన్నో గ్రామాలకు తాగునీటి సమస్యలకు పరిష్కారం అని అలాగే తెలంగాణ వ్యవసాయ రంగ పునరుత్థానానికి మార్గం చూపింది ఈ కాలేశ్వరం అని తెలియజేశారు. కేసీఆర్ దృఢ సంకల్పం,విశాల దృష్టికోణం వల్లే ఈ ప్రాజెక్ట్ స్థాయి ఈరోజు అంతర్జాతీయ గుర్తింపు పొందిందిఅని అన్నారు.నీటిని పచ్చని భవిష్యత్తుగా మలచాలన్న ఆయన సంకల్పమే తెలంగాణ రైతన్నల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది అని అన్నారు.తెలంగాణ ప్రజలు ధన్యులయ్యారు అని ఎందుకంటే వారికి కేసీఆర్ వంటి దూరదృష్టి కలిగిన నాయకుడు దొరికాడని సంతోషించారు అని అన్నారు.కానీ కొన్ని దుష్టశక్తుల వల్ల అధికారానికి కేసీఆర్ సార్ దూరమైన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారు అని అన్నారు.తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రూపకర్త, రాష్ట్ర ఏర్పాటు లో చావును ముద్దాడిన నాయకుడు అయిన కేసీఆర్ ను విచారించడం అంటే సీత అగ్ని ప్రవేశంతో సమానమేలి అని అన్నారు.ఇప్పుడే ప్రజలకు కాంగ్రెస్ పాలన అర్థం అవుతుంది. దేశంలో కాంగ్రెస్ పతనమైతే రాష్ట్రంలో ఇక కాంగ్రెస్ అనే పదమే ఉండదు. ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అని ఈరోజు నుంచి కాంగ్రెస్ పతనానికి నాంది అని తెలియజేశారు.అగ్ని ప్రవేశం చేసిన సీతమ్మ లాగ, లంకను గెలిచిన శ్రీరాముడి లా కేసీఆర్ మచ్చ లేకుండా నిలిచిపోతారు అని అన్నారు.కాంగ్రెస్ దుష్ట పాలనకు అంతం ఆరంభం అయ్యింది అని,కేసీఆర్ ను అనుమానించడం అంటే యావత్ తెలంగాణ సమాజాన్ని తప్పు పట్టడమేనని దీనికి కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలియజేశారు.

# నైపుణ్యాలపై శిక్షణ

మనప్రజాప్రతినిధి//తిరుపతిజిల్లా :ఎస్ఓఎస్ బాలల గ్రామంలో విలువలతో కూడిన జీవన నైపుణ్యాలపై శిక్షణా కార్యక్రమం ఏర్పేడు, 11 జూన్ 2025 ఎస్ఓఎస్ బాలల గ్రామం, కుటుంబ బలోపేత కార్యక్రమం పరిధిలో, ఈ రోజు ఏర్పాటు చేసిన "విలువలతో కూడిన జీవన నైపుణ్యాల" శిక్షణా కార్యక్రమంలో 100 మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల నుండి వచ్చిన పిల్లలు హాజరయ్యారు.ప్రముఖ మానసిక నిపుణుడు డా. సుధాకర్ రెడ్డి గారు శిక్షకునిగా కీలక భూమిక పోషించారు. ఈ శిక్షణలో జీవితం కోసం అవసరమైన ముఖ్యమైన




నైపుణ్యాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. వ్యక్తిత్వ వికాసం, కుటుంబంలో మరియు సమాజంలో సమర్థంగా ముందుకు సాగేందుకు అవసరమైన సామర్థ్యాలను బోధించారు.ఈ శిక్షణలో కవర్ చేసిన ముఖ్యమైన అంశాలు: 1. స్వయంపై అవగాహన, 2.కమ్యూనికేషన్ నైపుణ్యాలు, 3.భావోద్వేగ నియంత్రణ, 4.నిర్ణయాల తీసుకోవడం, 5.సమస్యల పరిష్కారం, 6.విమర్శాత్మక ఆలోచన, 7.సంబంధాల నిర్వహణ ఈ నైపుణ్యాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, మంచినీతి మరియు మానవీయ విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించేందుకు తోడ్పడతాయన్నారు.డా. సుధాకర్ రెడ్డి గారు నిజాయితీ, గౌరవం, దయ, శ్రమ, సహనం, సామాజిక బాధ్యత వంటి జీవిత విలువల ప్రాముఖ్యతను బోధించారు. ఈ విలువలు వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు, సమాజంలోనూ మార్గదర్శకంగా ఉంటాయని వివరించారు. కార్యక్రమాన్ని ఎస్ఓఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమం లొకేషన్ ఇన్‌చార్జ్ వి. సత్యనారాయణ గారి నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. సహోద్యోగులు మునిరత్నం మరియు వెంకటరమణ ఈ శిక్షణలో చురుకుగా పాల్గొని తమ సహకారం అందించారు.ఎస్ఓఎస్ సంస్థ పిల్లల శారీరక, మానసిక మరియు నైతిక అభివృద్ధికి కట్టుబడి పని చేస్తోంది. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం, విలువల పట్ల చైతన్యం పెంచడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది

# ఇంటర్నెట్ వినియోగంతో అభివృద్ధి

గుంటూరు, నారాకోడూరు జూన్ 11 (మన ప్రజా ప్రతినిధి) : ఇంటర్నెట్,నదుపాయాలను అందిపుచ్చుకొని ప్రజానీకం జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరుచుకోవాలని నారాకోడూరు ప్రజలను సెంట్రల్ టీం కోరింది. సకల శాఖలను ఇంటర్నెట్ కు అనుసంధానించి సంవృద్ధి కేంద్రంతో అన్నిటిని ఒకే గొడుగు కిందకు తెచ్చి తద్వారా గ్రామ ప్రజలు సాంకేతికంగ అభివృద్ధి చెందాలనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పం అని పేర్కొంది.గుంటూరు జిల్లా, నారాకోడూరు గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ప్రజలు,అధికార యంత్రాంగంతో కేంద్ర బృందం గ్రామస్థాయి సభ బుధవారం రెండవ సారీ జరిగింది.డిజిటల్ సేవ డిమాండ్ అంచనా కోసం గ్రామస్థాయి సర్వే ప్రశ్నా పత్రాన్ని స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంచింది.ఈ మేరకు ప్రజల ఉద్యోగ, వృత్తి,వ్యాపారాలు,జెండర్ వివరాలు, చరవాణిమరియు ఇంటర్నెట్






## -ఇంటర్నెట్ వినియోగంతో వృత్తి వ్యాపారాలు మరింత అభివృద్ధి కేంద్ర బృందం

వినియోగం తదితరాలతో కూడిన ప్రశ్నాపత్రాన్ని స్థానిక ప్రజలు లిఖిత పూర్వకంగ వారి అభిప్రాయాలను సేకరించింది.ఇంటర్నెట్ డిజిటల్ సేవలు మరియు వినియోగాన్ని గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు స్మార్ట్ మోడల్ విలేజ్ గా నారాకోడూరును కేంద్ర ప్రభుత్వం దేశంలోనే మూడో గ్రామంగా ఎంపిక చేయడం గమనార్హం.ఈ సందర్భంగా సభలో ఇంటర్నెట్ కు కావలసిన సదుపాయాలు గ్రామంలో ఉన్న సమస్యలు ఏంటని కేంద్ర బృందం ప్రజలను అడుగగా ప్రతిగా ఓ పెద్దాయన ఇందుకు సమాధానం బదులిస్తూ గ్రామంలో మురుగునీరు పారుదల సరిగా లేదని,సామూహిక సభలు నిర్వహించేందుకు కమ్యూనిటీ హాలు లేదని, కాలం చెల్లిన పంచాయతీ భవనం పెచ్చులుడుతోందని.ప్రధానంగా జిల్లాలోనే కూరగాయల సాగుకు పేరెన్నిక గన్న నారాకోడూరులో పంట విక్రయాలకు రహదారి కూడలీలో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని సెంట్రల్ టీం దృష్టికి తెచ్చారు.అంతకుముందు ఆయా శాఖల మండల అధికారులు ప్రజలకు మధ్య విధి నిర్వహణలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వివరించారు.తొలిత సభలో సెంట్రల్ టీం మాట్లాడుతూ స్థానిక పంట ఉత్పత్తులను ఆన్లైన్ ఫ్లాట్ ఫామ్స్ వేదికగా రైతాంగం అమ్మకాలు జరిపి మరింత లాభాలను అర్జించాలని. విద్య, వైద్యం తదితరాల డిజిటల్ సేవలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ మేరకు అక్కడ ఉన్నవారికి అవగాహన కల్పించేందుకు సభలో ప్రొజెక్టర్ ద్వారా దృశ్యాలను చూపించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ శర్మ, మండల అభివృద్ధి అధికారి ఊహారాణి స్థానిక తెదేపా నాయకులు ఉప్పల రవికుమార్, వెలగా సాంబశివరావు, వెలగా పవన్ పాల్గొన్నారు

# బ్యాంక్ సేవలపై అవగాహన

మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 11 :చేగుంట మండల చందాయిపెట్ గ్రామం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ మాన్య నాయక్, రైతులకు బ్యాంక్ సేవలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ రైతులు తాము తీసుకున్న బ్యాంకు లోను, ప్రతి సంవత్సరం మిత్తి తో సహా రెన్యువల్ చేయాలని, దీని ద్వారా తిరిగి అప్పు తీసుకున్నప్పుడు సివిల్ పెరుగుతుందని, బ్యాంకులో ఖాతాదారులు గోల్డ్ లోన్, క్రాఫ్ట్ లోన్, స్వయం సంఘాల గ్రూపులకు, 20 లక్షల రూపాయల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు, బ్యాంకులో ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉంటుందని, ఖాతాదారుడు 50




సంవత్సరాల లోపు ఉన్నట్లయితే 470 రూపాయలు కట్టిన యెడల అతనికి ప్రమాదం జరిగినప్పుడు రెండు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉందని, ఖాతాదారుడు సంవత్సరానికి 12,000 రూపాయలు కట్టిన యెడల ఆ కుటుంబానికి 5 లక్షల వరకు, ఆ కుటుంబంలో నలుగురికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ కృష్ణ,గ్రామస్తులు పబ్బ నాగేష్ గుప్తా,బాసరాజు, ఆంజనేయులు, యూసుఫ్, ఆక్బార్, మల్లేష్, ఎల్లమేశ్వర్,తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు ఇందిరమ్మ పట్టాలు

మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 11:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ నిర్మాణంలో భాగంగా..నియోజకవర్గంలోని చేగుంట మండలం వడియారం, చందాయిపెట్ గ్రామంలో నిరుపేద కుటుంబ,లబ్ధిదారులకు బుధవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు., 8 లక్షల ఎల్ఓసి చెక్కు ను అందజేసినచెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట మండలం, జైత్రం తాండకు చెందిన రిషి వర్ధన్ కు 8లక్షల ఎల్ఓసి చెక్కు ను అందజేశారు, అనంతరం చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ, పదార్థాలు స్వీకరించారు,మరియు రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్ కొడుకు, కూతురు, సారి, దోతి ఫంక్షన్ లో



పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ వడ్ల నవీన్ కుమార్,జనరల్ సెక్రటరీ మొజామిల్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సమ్ ఒద్దీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి సాయి కుమార్ గౌడ్, స్టాలిన్ నర్సిములు, ఆంజనేయులు, చౌదరి శ్రీనివాస్,కొండి శ్రీనివాస్,సంద్రుగు శ్రీకాంత్, ఆగం, మోహన్ నాయక్, బాసరాజు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట,అంగన్వాడి బాట

మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 11: "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని పొలం పల్లి లో ప్రారంభించిన సూపర్వైజర్ శైని సువర్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి బడిలో చేర్పించే కార్యక్రమంలో గ్రామ పంచాయతీలు ,గ్రామ ప్రజలను భాగస్వాములను చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 10 న "అమ్మ మాట అంగన్వాడి బాట" ప్రారంభించిందని దీనికి మండలంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్ల చేయాలని,అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించామని తెలియజేశారు,. ఈ కార్యక్రమానికి పిల్లల,తల్లిదండ్రులతో,పాటు, గ్రామ పెద్దలు, అందర్నీ,భాగస్వాములను చేయాలని చెప్పారు. అంగన్వాడీ ఆవరణలను శుభ్రంగా ఉంచుకోవడం, అనవసరమైన సామాగ్రిని తొలగించడం, చెత్తా,చెదారం తీసేసి పిల్లలు సంతోషంగా అంగన్వాడీలో చేరేలా తల్లుల, కమిటీలు, స్వయం




సహాయక సంఘాలతో గ్రామంలో తిరగాలని,అంగన్వాడీ ద్వారా అందించే సేవల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ నెల 17న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించాలని, పాఠశాల పూర్వ విద్య ప్రాముఖ్యతను మరోసారి అందరికీ తెలియజేయాలని, ఇందుకు సంబంధించి అంగన్వాడీల ద్వారా అందించే పుస్తకాలు, అసెస్మెంట్ కార్డులు ప్రదర్శించాలని, తల్లిదండ్రులతో పాటు, తాతలు,అమ్మమ్మలు,నానమ్మలు అందర్నీ పిలవాలని, గ్రామ పెద్దలను గ్రామంలోని ప్రజలను ఇందులో భాగస్వాములు చేయాలని, ఆరోగ్యంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అవార్డు ఇవ్వాలని, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ మమత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఆశ వర్కర్, తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న స్నేహితులు

మనప్రజాప్రతినిధి//చేగుంట, జూన్ 11: బాల్యమిత్రుడి కుటుంబనికి అర్థక సహాయం అందించిన బాల్యమిత్రులు, వివరాలకు వెళితే మెదక్ జిల్లా మసాయిపెట్ మండలం,పోతనపల్లి గ్రామానికి చెందిన బర్రె మహేష్, ఇటీవల అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న తమ మిత్రుడు చనిపోయారని విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించిన బాల్య మిత్రులు,



# ప్రభుత్వ వైఫల్యం



మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 11:రాష్ట్ర ప్రభుత్వం ఎర్పడి 18 నెలలు కావస్తున్నా గ్రామ పంచాయతీ లకు నిదులు విడుదల చేయక పోవడం ప్రభుత్వ వైపల్యం మే కారణం అని చేగుంట మండల బిజెపి అధ్యక్షులు ఎల్లారెడ్డి అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు కాని ఉచిత పధకాలను ప్రవేశపెట్టి, గ్రామ పంచాయతీ లకు నిదులు విడుదల చేయక, పంచాయతీ కార్యదర్శులకు శాపంగా మారింది, కార్యదర్శులు అప్పులు చేస్తు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు,ఊరురా సొనియా గాంధీ విగ్రహలు పేడుతానన్న ముఖ్యమంత్రి కి పంచాయతీ లకు నిదులు ఇయ్యాల నే సోయి లేక పాయే, ఇప్పుడు వర్షాకాలంలో అంటు వ్యాదులు, సోక కుండా ఉండాలంటే,గ్రామమంతా శుబ్రంగా ఉండాలి, పని చేసే పారిశుద్ధ్య కార్మికుల కు నేల, నేల,జీతాలు రాక,వాల్లు ఇబ్బందులు పడుతున్నారు, గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ల, డిజిల్ బిల్లు లు రాక పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ తాళం చెవి లు మండల అభివృద్ధి అధికారి కి అప్ప చేప్పినారు, తెల్లవారితే గ్రామాలలో చెత్త తో నిండి పోతాయి, అంటు వ్యాదులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి, ఇప్పటికైనా పంచాయతీ లకు నిదులు విడుదల చేయాలి, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున దర్నాలు, రాస్తారోకో లు, చేపడుతామని అన్నారు,చేగుంట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గా ఎచ్చరిస్తున్నాముఅని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు దొంత్తిరెడ్డి ఎల్లారెడ్డి,కుమ్మరి నర్సింలు, జూకంటి శోభన్,బక్క సాయిబాబా, వేణుగౌడ్, భూపాల్ రెడ్డి,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొమ్మూరి తోనే



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ :కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదోడి సొంతింటి కల.. జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్,ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తరిగొప్పుల గ్రామం మరియు జాల్బాయ్ తండా, బోత్తలపరే గ్రామాల లోని నిరుపేద కుటుంబాలకి కొమ్మూరి ప్రతాపరెడ్డి,ఆధ్వర్యంలో మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగినది, ఈ సందర్భంగా పలు గ్రామాల లబ్దిదారులు మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలపడం జరిగినది, ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల అధ్యక్షులు,జనగామ జిల్లా జనరల్ సెక్రెటరీ బృంగి శివకుమార్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసిరెడ్డి, తరిగొప్పుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరవెల్లి పోచయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై పోరాటం

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 12 జూన్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కురుమ సంఘం లో సిపిఐ ఇల్లంతకుంట 13వ మండల మహాసభ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటివేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుంటీ వేణు మాట్లాడుతూ దేశంలో ఆపరేషన్ కగార్ పేరు మీద వేలాది మంది పొట్టను పెట్టుకుంటున్నా బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. మావోయిస్టులను శాంతి చర్చలకు పిలిచి మావోయిస్టు పార్టీ కోరుకున్న విధంగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి పరిష్కరించాలి అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుమీద సిపిఐ ఎంఎల్ మావోయిస్టు పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబర్ల కేశవరావు హత్య పైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని అన్నారు. శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ సుధాకర్ ను కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. స్థానికంగా ఎన్నికలలో సిపిఐ పార్టీ నుంచి ఇల్లంతకుంట మండల జడ్పిటిసి 6 ఎంపీటీసీలకు లౌకిక వామపక్ష ప్రజాతంత్ర వాదులతో కలిసి పోటీ చేయాలని జిల్లా పార్టీ నిర్ణయించిందన్నారు.ఈ మండల మహాసభకు మండల కార్యదర్శిగా తీపి రెడ్డి తిరుపతిరెడ్డి, ఏడుగురు తోటి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది%ఎ% అన్నారు.ఈ కమిటీ ఆధ్వర్యంలో రేపు భవిష్యత్తులో సిపిఐ పార్టీ అనేక పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.భూమిలేని నిరుపేదలకు భూములు పంచె కార్యక్రమానికి సిపిఐ పూనుకోవాలి. ఈ నెల 16న సిపిఐ నాలుగవ జిల్లా మహాసభలు లహరి ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి.ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు బోడ లక్ష్మారెడ్డి , గొల్లపల్లి శ్రీనివాస్,అబ్బాసని రవి,మంద అనిల్ కుమార్, పెండేల ఆధిత్య,బండారి చందు,జుట్టు సూర్య, గాండ్ల అనిల్, సావనపెల్లి విష్ణు,రాజు,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్

-జాతీయ మెగా లోక్ అదాలత్ ను
కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
-సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి
-కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము
-లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం
జరుగుతుంది
-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా :14-06-2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని కమిషనర్ అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు.

# పాదయాత్రలో పాల్గొన్న మంత్రి జూపల్లి





మనప్రజాప్రతినిధి//కొల్లాపూర్,:జై బాపు,జై బీమ్..జై సంవిదాన్ పాదయాత్రలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు. కొల్లాపూర్ న్యూస్:- మహాత్మా గాంధీ వారసత్వాన్ని డా”బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యం గా జైబాపు జైబీమ్ జైసంవిదాన్ అబియాన్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ఏఐసిసి,టిపిసిసి అదేశాల మేరకు జైబీమ్ జైబాపు జైసంవిదాన్ లో బాగంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్ద కొత్తపల్లి మండలం దేవుని తిరుమలాపూర్,వెనచెర్ల గ్రామాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాదయాత్ర చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్ళి స్వాతంత్ర్య పోరాటంలో పార్టీ చేసిన సేవలు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు తాజా మాజీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి , కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డు

మనప్రజాప్రతినిధి//పాములపాడు జూన్11 :నంద్యాల పట్టణంలోని, చాబోలు రోడ్డులో ఉన్న ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో 10వ తరగతి పబ్లిక్ అత్యధిక మార్కులు సాధించిన పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూఖ్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం చేశారని ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర తెలియజేశారు ఈ సందర్భంగా పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి. నాగ రవీంద్ర మాట్లాడుతూ 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన పి.మల్లన్న, జె. యశస్విని, జి.హైమావతి, పి. భవాని లకు గతంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, ఇప్పుడు రాష్ట్ర న్యాయ %డ% మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డి. ఫరూఖ్, మన జిల్లా కలెక్టర్- జి. రాజకుమారి గణియా బెస్ట్ స్టూడెంట్స్ గా షైనింగ్ స్టార్స్ అవార్డులు, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అవార్డులు సాధించిన విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఇంకా మన పల్లెటూరి విద్యార్థులు మంచి ప్రతిభాపాటవాలు చూపి ఉన్న శిఖరాలకు అధిరోహించాలని ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర ఆకాంక్షించారు.



-పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం చేసిన మంత్రి, కలెక్టర్
-వి.నాగ రవీంద్ర ప్రిన్సిపాల్

# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

పాములపాడు//జూన్ 11 మనప్రజాప్రతినిధి): – పాములపాడు,మండలంలోని, కృష్ణారావు పేట గ్రామం నుండి తుమ్మలూరు గ్రామం వరకు వేసే తారురోడ్డు నిర్మాణానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య భూమి పూజ చేసి ప్రారంభించారు అనంతరం ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ తుమ్మలూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామంలోకి 34.5 లక్షల నాబార్డ్ నిధులతో తారురోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి లకు శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.ప్రసాద్ రావు, ఎంపీటీసీ, ఎంపీడీవో– ఎన్.చంద్రశేఖర్, ఎస్సై– కే.సురేష్ బాబు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్– ఏపిఓ బి.అలివేలు మంగమ్మ, పంచాయతీరాజ్ శాఖ ఏఈ– బి.వి. ఎన్.రాఘవేంద్ర ప్రసాద్, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు మద్దూరు తిమ్మారెడ్డి, గండగారి.వెంకటేశ్వరరెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, ఎర్ర గూడూరు హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, నాగార్జున రెడ్డి, పాములపాడు గోవిందు, బానకచర్ల బండ్లమూరి.చంద్రశేఖర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, పోలీస్ సిబ్బంది,మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరుకోవడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, అనారోగ్యం బారిన పడిన నరేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి అధైర్య పడవద్దు ధైర్యం గా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు ఆయన వెంట నాయకులు జిల్లా సందీప్, దాచేపల్లి నర్సింగ్ రావు ఉపేందర్ రెడ్డి, నీల రమేష్,నల్ల మహేందర్, బందారం క్రాంతి,వెంకటయ్య, మ్యాకల రమేష్,అఖిల్ మాల, ఉన్నారు.



-బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి
-కర్రె నరేష్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.
మనప్రజాప్రతినిధి//చేర్యాల

# పట్టాలు మంజూరు చేయాలి

మనప్రజాప్రతినిధి //చేర్యాల :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టన్ని స్వాగతిస్తున్నామమని, వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధికారులను కోరారు. బుధవారం చేర్యాల పట్టణంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ దిలీప్ నాయక్ కు సిపిఐ నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న నేపద్యంలో నేడు జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు



-భూభారతిని స్వాగతిస్తున్నాం
-సీపీఐ ఆధ్వర్యంలో చేర్యాల తహశీల్దార్ కు వినతి
-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

చేసుకున్న ప్రతీ రైతు సమస్యను పూర్తి స్థాయిలో పరిశీలించి నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యలు పరిష్కరించి రైతులకు పెట్టా దార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. రైతులు భూ స్వాముల వద్ద కొనుగోలు చేసి సాదా బైనామ కాగితలతో కబ్జాలో ఉంటూ పంటలు పండించుకుంటున్న వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం గతంలో నిరుపేదలకు పంపిణీ చేసిన భూముల్లో పట్టాలు లభించని రైతులకు పెట్టా సర్టిఫికేట్లు జారీ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పాత పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉండి కబ్జాలో ఉన్న రైతుల భూములకు కబ్జా పంచనామా నిర్వహించి పట్టాలు ఇవ్వాలని, గతంలో ధరణి ద్వారా వచ్చిన భూ సమస్యలను, కోర్టు పరిదిలో ఉన్న సమస్యలను ఇరువురు రైతుల ఏకాభిప్రాయం మేరకు పట్టాలు మార్పిడి చేసుకునే విధంగా చూడాలన్నారు. గతంలో రైతులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కలిగి ఉండి మ్యూటేషన్ కాకుండా పిండిగ్ లో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను నిర్ణీత కాలంలో సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామగల్ల నరేష్, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కౌన్సిల్ సభ్యులు గజ్జల సురేందర్,కందూరి నాగరాజు,రైతులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై పోరాటం

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 12 జూన్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కురుమ సంఘం లో సిపిఐ ఇల్లంతకుంట 13వ మండల మహాసభ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటివేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటీ వేణు మాట్లాడుతూ దేశంలో ఆపరేషన్ కగార్ పేరు మీద వేలాది మంది పొట్టను పెట్టుకుంటున్నా బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. మావోయిస్టులను శాంతి చర్చలకు పిలిచి మావోయిస్టు పార్టీ కోరుకున్న విధంగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి పరిష్కరించాలి అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుమీద సిపిఐ ఎంఎల్ మావోయిస్టు పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబర్ల కేశవరావు హత్య పైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని అన్నారు. శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ సుధాకర్ ను కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. స్థానికంగా ఎన్నికలలో సిపిఐ పార్టీ నుంచి ఇల్లంతకుంట మండల జడ్పిటిసి 6 ఎంపీటీసీలకు లౌకిక వామపక్ష ప్రజాతంత్ర వాదులతో కలిసి పోటీ




-సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

చేయాలని జిల్లా పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ మండల మహాసభకు మండల కార్యదర్శిగా తీపి రెడ్డి తిరుపతిరెడ్డి, ఏడుగురు తోటి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది%ఎ% అన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో రేపు భవిష్యత్తులో సిపిఐ పార్టీ అనేక పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూమిలేని నిరుపేదలకు భూములు పంచె కార్యక్రమానికి సిపిఐ పూనుకోవాలి. ఈ నెల 16న సిపిఐ నాలుగవ జిల్లా మహాసభలు లహరి ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు బోడ లక్ష్మారెడ్డి , గొల్లపల్లి శ్రీనివాస్,అబ్బాసని రవి,మంద అనిల్ కుమార్, పెండేల ఆధిత్య,బండారి చందు,జుట్టు సూర్య, గాండ్ల అనిల్, సావనపెల్లి విష్ణు,రాజు,అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పల్లా ని పరామర్శించిన మాజీ సీఎం

మనప్రజాప్రతినిధి//చేర్యాల,:ఎర్ర వెల్లి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం గాయపడి సోమాజిగూడ యశోధ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని బిఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పరామర్శించారు. ప్రస్తుతం ఎలా ఉంది అని మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం హుటాహుటిన హాస్పిటల్ కు వెళ్లిన మాజీ సీఎం కెసిఆర్ వైద్యులతో మాట్లాడి పల్లాకు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని జనజీవనంలోకి రావాలని



-రాజేశ్వర్ రెడ్డి,తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మాజీ సీఎం

కెసిఆర్ ఆకాంక్షించారు. కాగా ఆయన వెంటా మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, సంతోష్ కుమార్ ఉన్నారు

# పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

మనప్రజాప్రతినిది:(హుజూర్ నగర్) : –ప్రధాన కార్యదర్శిగా గంజి శివ. హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, హుజూర్ నగర్ పద్మశాలి భవన్ లో మట్టపల్లి అఖిలభారత పద్మశాలి అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ కన్వీనర్ చిలువేరు అంజయ్య గార్ల ఆధ్వర్యంలో బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని పద్మశాలి భవన్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు గారు మాట్లాడుతూ పట్టణంలో పద్మశాలి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పద్మశాలి సంగం పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పద్మశాలి కుటుంబాల్లో పేదవారిని గుర్తించి ప్రభుత్వ నుండి పూర్తి సహకారం అదేవిధంగా నూతన కమిటీ ద్వారా కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా గంజి శివ,కోశాధికారి నామనిచంద్రశేఖర్. ఉపాధ్యక్షులుగా. దీకొండ వెంకటేశ్వర్లు. గుర్రం శ్రీనివాస్ .సంగిశెట్టి వెంకటేశ్వర్లు .కల్వకుంట్ల సైదులు. కొండ రాజేంద్రప్రసాద్. కార్యదర్శులుగా చిన్నం నవీన్. సంగు మల్లేష్ .ముషిని వెంకటేశ్వర్లు .పులిపాటి కిషోర్ గజవెల్లి వెంకటేశ్వర్లు .ముషం రవికుమార్. సహాయ కార్యదర్శులుగా ముశిని రామయ్య .కొండ హరీష్. గౌరవ అధ్యక్షులుగా దీకొండ లక్ష్మీనారాయణ. గౌరవ సలహాదారులుగా భవన నిర్మాణ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.



# శిక్షణ కార్యక్రమం





## -ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పాఠశాల పారిశుధ్య సహాయకులకు శిక్షణ

మనప్రజాప్రతినిధి//కోరుట్ల ఇంచార్జ్ //తేదీ జూన్ 11: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జూన్ 11 బుధవారం రోజున కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కోరుట్ల మండల స్థాయి ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ప్రధానోపాధ్యాయులకు మరియు పాఠశాల పారిశుధ్య సహాయకులకు (స్కావేంజర్) శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు,బాల ,బాలికల మూత్రశాలలు,తరగతి గదులు , పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే మండలంలోని అన్ని పాఠశాలలు తరగతి గదులు, మూత్రశాలలు, వంటగది మొదలగునవి అన్ని పరిశుభ్రంగా పరిశుభ్రంగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లమయ్య గుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనిల్ గారు మాట్లాడుతూ వర్ష కాలం కాబట్టి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి నీటి నిల్వలు పాఠశాల ఆవరణలో ఉండకుండా చూడాలని చెప్పారు. స్కావెంజర్లు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మీకు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువచ్చినచో మేము ఉచిత పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు,ఎ. శ్రీనివాస్,నల్ల భూమయ్య, సిహెచ్ కృష్ణ మోహన్ రావు, రిసోర్స్ పర్సన్ శ్రావణ్ కుమార్,సి.ఆర్.పి లు పి.గంగాధర్,జ్యోతి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# అడ్మిషన్లు ప్రారంభం




## -ప్రిన్సిపాల్ బి.భాగ్యలక్ష్మి

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 11:ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి నందు అడ్మిషన్స్ జరుగుచున్నవి పదవ తరగతి పాస్ ఐన విద్యార్థినిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు, ప్రతి సంవత్సరం స్టేట్ ర్యాంక్స్ మరియు అత్యధిక మర్క్స్ సాదిస్తున్న విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపాల్ డా “ బి. భాగ్యలక్ష్మి మరియు స్టాఫ్ అభినందనలు తెలియజేసారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఆ తరువాత చదివే బిటెక్ కోర్స్ పూర్తిగా ఉచితంగా ఉంటుందని తల్లి దండ్రులకు,విద్యార్థులకు ఇంటింటికి తిరిగి ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ అవగాహనా కల్పిస్తూ అడ్మిషన్స్ చేయడం జరుగుతుంది, లిలికళాశాల ప్రత్యేకతలు

1. ఎం పిసి, బై పిసి, సి ఇసి,హెచ్ ఇ సి,అన్ని గ్రూప్స్ తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియాల్లో కలవు
2. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం
3. ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణి
4. ఉపకార వేతనాలు
5. ఉచిత హాస్టల్ వసతి
6. అదునతన లైబ్రరీ మరియు రీడింగ్ రూమ్
7. ప్రతిరోజు మెడిటేషన్ క్లాసులు
8. ప్రతినెల పర్సనలిటీ డవలప్మెంట్ క్లాసులు
9. విద్యార్థినిలకు వైద్య పరీక్షలు
10. మినరల్ వాటర్ సౌకర్యం
11. ఉచిత ఎం సెట్ కోచింగ్

ఇన్ని సౌకర్యాలు వున్నా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి నందు చెరగలరని కళాశాల ప్రిన్సిపాల్ డా బి. భాగ్యలక్ష్మి మరియు స్టాఫ్ ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు

# చట్టాలపై అవగాహన






## -మహిళల రక్షణ చట్టాలపై అవగాహన అవసరం
## -సిద్దిపేట షీటీం బృందం

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దిపేట షీ టీం బృందం ఏఎస్ఐ కిషన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మర్పడగ గ్రామ శివారిలో ఉపాధి హామీ పనిచేస్తున్న కార్మికులతో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సిద్దిపేట షీ టీం అధికారులు మాట్లాడుతూ కొంతమంది ప్రజలు సైబర్ నేరాల బారినపడి డబ్బు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఆన్లైన్ ద్వారా లావాదేవీలు నడిపే వారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియాలని లింక్స్ పై క్లిక్ చేయకూడదని తెలిపారు. సైబర్ నేరాగాళ్లు మాయ మాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని లోన్లు ఇస్తామని ఇతరత్న ఆశలు పెట్టి ఆన్లైన్ ద్వారా డబ్బు ఇరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్లకు సంప్రదించ కూడదని వివరించారు. ఒకవేళ అనుకోకుండా సైబర్ నెరగల బారిన పడి డబ్బు పోగొట్టుకుంటే, డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ సిటీ నెంబర్ 8712667434 నంబర్లకు ఫోన్ చేసి డబ్బు పోగొట్టుకున్నట్టు విషయం ఫిర్యాదు చేయాలని షీ టీం సిబ్బంది సూచించారు. స్మార్ట్ ఫోన్ వాడే పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీ టీం బృందం మహిళా కానిస్టేబుల్ రజిని, మమత, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ రఫీ, ఉపాధి హామీ పథకం కార్మికులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సర్కార్ పేదల నడ్డి విరుస్తుంది

## -మోడీ సర్కార్ గ్యాస్, నిత్యసర ధరలు పెంచి పెదల నడ్డి విరుస్తుంది
## -మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సునీత రావు



మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 11:కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు విమర్శించారు. జై బీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా మెదక్ లోని గోల్కొండ వీధిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని కొనియాడారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలు వేస్తామన్నారు. రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారులంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. %జు% కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని,జిల్లా నాయకులు ముక్తా బాయి, కమల, స్వరూప, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ , కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జర్నల్ సెక్రెటరీ అయితారం మహేశ్వరి మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కు మొరపెట్టుకున్న కార్యదర్శులు

మనప్రజాప్రతినిది//చేగుంట జూన్ 11:-నిధులు లేక, ఆర్థిక భారం మోయలేము -ఎంపీడీఓ కు టక్టర్ తాళం చేవి అప్పుచెప్పిన పంచాయతీ కార్యదర్శులు చేగుంట మండల పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల తాళం చెవిలను స్థానిక ఎంపీడీవో చిన్న రెడ్డి కి అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ఇకనుండి అర్థిక సంబంధిత పనులు, ఇక చేయమని చెప్పటం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టీ చిన్నారెడ్డి, ఎంపీవో ప్రశాంత్, వివిధ గ్రామల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీగా వ్యాపారం చేయాలి ఖమ్మం జిల్లా కలెక్టర్

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా : ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కల్తీలేని, నాణ్యమైన ఉత్పత్తులకు కేరాఫ్ గా మహిళా మార్ట్ నిలవాలిలి ఖమ్మం మహిళా మార్ట్ ను సందర్శించి పిండివంటలను కొనుగోలు చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రజల్లో విశ్వాసం పెంపోందించేలా న్యాయబద్ధంగా మహిళా సంఘాలు వ్యాపారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



బుధవారం ఖమ్మం నగరంలో ఉన్న మహిళా మార్ట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మహిళా మార్ట్ నిర్వహణలో మహిళలు ఎదుర్కొన్న అనుభవాలను, ఇంకా ప్రభుత్వ పరంగా ఏమైనా సౌకర్యాలు కావాలని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం విస్తరించేందుకు కొత్త, కొత్త ఆలోచనలు, కొనుగోలుదారులకు అవసరమైన ఉత్పత్తులను ఉంచే విధంగా ఏర్పాటు చేస్తూ వారి యొక్క సలహాలను తీసుకోవాలని మహిళా సభ్యులకు కలెక్టర్ సూచించారు.



సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి కల్తీలేని నాణ్యమైన పదార్దాలు సరసమైన ధరలకు ఖమ్మం మహిళా మార్ట్ లో లభిస్తాయనే నమ్మకం ప్రజలలో ఏర్పడుతున్నదని, దానిని నిలబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన దగ్గర ప్యాకింగ్ కూడా అద్భుతంగా జరుగుతుందని, ఇదే విధానం కొనసాగించాలని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్దాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించుకొని మీరు మాత్రమే నిర్ణయించాలని అన్నారు. ఒక ర్యాక్ లో మహిళా సంఘాలు తయారు చేసే పదార్దాలను ప్రత్యేకంగా పెట్టాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ నుంచి వచ్చే లాభాలతో వ్యాపార విస్తరణకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనారోగ్యం కల్గించే పదార్దాలు మన మహిళా మార్ట్ లో అమ్మడానికి వీలు లేదని, విస్తరాకులు సన్న రకమైన ప్లాస్టిక్ లేనివి విక్రయించాలని అన్నారు. మహిళలపై అపారమైన నమ్మకంతో అవకాశం కల్పించామని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో స్టాక్ ఎంట్రీ, ఇతర పనులు చేసేందుకు రెండు కంప్యూటర్, ప్రింటర్ లతో ఏర్పాటు చేయాలని, అవసరమైన సామాగ్రిని కలెక్టరేట్ నుంచి అందిస్తామని అన్నారు. బ్యాగ్ డిపాజిట్, పాదరక్షలు కోసం మహిళా ప్రాంగణం బయట ఒక ర్యాక్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా ఇతర లోగో పదార్దాలు అమ్మవద్దని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ కు మరింత మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగ్స్ వాడాలని అన్నారు. అనంతరం ఖమ్మం మహిళా మార్ట్ లో కొన్ని పదార్థాలు, పిండి వంటలను కొనుగోలు చేసి కలెక్టర్ ఫోన్ పే ద్వారా బిల్ చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ కలెక్టర్

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా : ఖమ్మం త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు.తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని





తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు,అధికారులు, తదితరులు. పాల్గొన్నారు

# కఠిన చర్యలు

మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బుధవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను




ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు స్వప్న,రామకృష్ణ,శ్యామ్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా:మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ భూములలో ఉంటున్న నిరుపేదలకు పక్కా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు గాను ప్రభుత్వ భూములలో స్లమ్స్ ను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టరు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఉన్న మురికివాడలలో ఉన్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వాటిని తిరిగి నిర్మించేందుకుగాను స్థలాలను గుర్తించేందుకు తహాసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పనిచేసి నివేదిక సమర్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద శిథిలావస్థలో, ఇరుకుగా ఉన్న ఇళ్లను పునరాభివృద్ధి చేసేందుకు గాను





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటిలలో వార్డులలో ఉన్న స్లమ్ ఏరియాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములలో మురికివాడలలో ఉన్న ఇళ్లను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆ కుటుంబాల సమ్మతితో నివేదికలు తయారు చేసి ఈ నెల 13వ తేదిలోగా నివేదికలు అందించాలని తెలిపారు. సర్వేలో, ప్రజలను ఒప్పించడంలో స్థానిక నాయకులను భాగస్వాములను చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని మురికివాడల నివాసితులకు అన్ని సౌకర్యాలతో పాటు గౌరవప్రదమైన గృహాలను అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ హౌజింగ్ ఈఈ రమణమూర్తి, తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా: -మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు గారి చేతుల మీదుగా బాల కార్మిక నిర్మూలన దినోత్సవం 12 2025 సందర్భంగా గోడ పత్రిక పోస్టర్ని రిలీజ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి జిల్లా సంక్షేమ అధికారి అయినటువంటి శారద మరియు బాల రక్షక భవన్ కోఆర్డినేటర్ తిరుమలాదేవి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్, మరి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రేణుక, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, మరియు సిబ్బంది ప్రత్యేక దత్తత ఏజెన్సీ మేనేజర్ అరుణ్ జంజల్, సతీష్ ఓ ఆర్ డబ్ల్యు యొక్క కార్యక్రమంలో పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.



# పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం


నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ) నేరేడుచర్ల పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎర్రగొర్ల గంగయ్య సతీమణి ఎర్ర గొర్ల పుష్పలత కుటుంబానికి మండల పిఆర్టియు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయంతో సేకరించిన 55 వేల రూపాయలను మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా



అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఎంఈఓ పి సత్యనారాయణ రెడ్డి పిఆర్టియు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు ఎర్రగొర్ల గంగయ్య మరణం పి ఆర్ టి యు సంఘానికి తీరని లోటు అని అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సహాయమును అందించిన మండల శాఖ ఉపాధ్యాయ ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కీర్తిశేషులు ఎర్రగొర్ల గంగయ్య సతీమణి పుష్పలత కుటుంబానికి ఎల్లవేళలా పిఆర్టియు సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ ఎం సత్యనారాయణ, రిటైర్డ్ టీచర్ కృష్ణయ్య, మండల సీనియర్ ఉపాధ్యాయులు జె శ్రీనివాస్ ఎం వెంకట్ రెడ్డి గారుఎన్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.


# యువతి అదృశ్యం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా:మేడ్చల్ జిల్లా కాప్రా, జై జవాన్ కాలనీ, జమ్మిగడ్డ నివాసి కుమారి లాలి కదర (20) అదృశ్యం కావడంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.ఆమె తల్లి, చంద్ర కదర ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, కుషాయిగూడలోని సిద్ధార్థ ఎలక్ట్రానిక్స్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న లాలి, జూన్ 10, రాత్రి చివరిసారిగా కనిపించింది. ఈ కుటుంబం ఇచ్చిన చిరునామాలో నివసిస్తుంది, లాలి ఆరుగురు పిల్లలలో చిన్నది. ఆమె ఒక్కతే ఇంకా వివాహం కాలేదు.జూన్ 10,న రాత్రి 11:30 గంటల ప్రాంతంలో లాలి మొబైల్ ఫోన్ వాడకంపై తాను హెచ్చరించినట్లు చంద్ర కదర తెలిపారు. జూన్ 11,న తెల్లవారుజామున 3:00 గంటల ప్రాంతంలో లాలి మేనకోడలు పూజ నిద్రలేచి చూడగా లాలి కనిపించలేదు.ఆందోళన చెందిన చంద్ర కదర వెంటనే లాలి మొబైల్ ఫోన్‌కు కాల్ చేశారు. లాలి స్పందించి, పది నిమిషాల్లో తిరిగి వస్తానని చెప్పింది. అయితే, ఆ తర్వాత ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడింది, అప్పటి నుండి ఆమె జాడ తెలియలేదు.కుటుంబ సభ్యులు లాలి కోసం బంధువులు, స్నేహితుల వద్ద విస్తృతంగా గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు.లాలి కదర 4 అడుగుల 8 అంగుళాల పొడవు, తెలుపు రంగులో ఉంటుంది. ఆమెకు హిందీ, తెలుగు, నేపాలీ భాషలు వచ్చు.పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.లాలి కదర ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీసులను సంప్రదించాలని కోరారు.



# తెలంగాణకు వరం కాళేశ్వరం...

నంగునూరు// జూన్ 11మన ప్రజాప్రతినిధి :కేసిఆర్ కు మద్దతు తెలిపేందుకు నంగునూరు మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బీఆర్కే భవన్ వద్దకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేసీఆర్‌కు మద్దతుగా జై కేసీఆర్.. జై తెలంగాణ%ొ%అని నినాదాలు చేశారు. దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి నినాదాలు చేసి రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.మొత్తంగా బీఆర్కే భవన్ పరిసరాలు పోలీసులతో మోహరించడంతో.. పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు.మాట్లాడుతూకాళేశ్వరం నాలుగేళ్లలో పూర్తి చేసి 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో వంద కాంపోనెంట్స్ ఉన్నాయి. ఒక్క దాంట్లో చిన్న సమస్య వస్తే మొత్తం




-కేసీఆర్‌కు మద్దతుగా బిఆర్కే భవన్ కు నంగునూర్ మండల బిఆర్ఎస్ కార్యకర్తలు
-దేశ్ కీ నేత కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న కార్యకర్తలు
-దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.



ప్రాజెక్ట్ వేస్ట్ అంటున్నారు. ఇరిగేషన్పై కేసీఆర్కు ఉన్న అవగాహన ఏ నాయకుడికి లేదు. ప్రజల దృష్టి మరల్చడానికి సీఎం ఆడిస్తున్న డ్రామాలు ఇవి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టిని మరల్చడానికి సీఎం ప్రయత్నిస్తున్నారు మేడిగడ్డలో కాంగ్రెస్ వాళ్లే కుట్ర చేసి ఉంటారు. సీఎం రేవంత్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.మంత్రులకు శాఖలు కేటాయించడానికి కూడా ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లారు. 94వేల కోట్ల ప్రాజెక్టు లో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది.బీఆర్ కే భవన్ వద్దకు చేరుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు.కాళేశ్వరంపై విచారణ తుది దశకు చేరుకుంటోంది. ఇన్నాళ్లూ అధికారులు నిర్మాణ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవలే మాజీ మంత్రులనూ విచారించింది

# మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులు..





-బాధిత కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేత
-అనారోగ్యంతో చనిపోయిన స్నేహితున్ని కుటుంబాన్ని తోటి స్నేహితులు ఆర్థికంగా ఆదుకున్నారు

నగునూర్//జూన్11 మనప్రజాప్రతినిధి:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన తాళ్ళపల్లి భుమయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య, పిల్లలు ఒంటిరి కావడంతో వారిని ఆదుకునేందుకు నిర్ణయించిన భుమయ్య చిన్ననాటి స్నేహితులు 20,000 ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు నంగునూరు మండలం నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 1995-1996 బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు బుధవారం రూ.20,000 సేకరించి ఆర్థిక సహాయాన్ని భుమయ్య కుటుంబానికి బుధవారం అందజేసి ఆదుకున్నారు. భవిష్యత్‌లో కూడా అండగా ఉంటామని వారు భరోసాను కల్పించడంతో బాధితుడి కుటుంబానికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నాగరాజు సంతోష్ మంజుల బోంగోని శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

మనప్రజాప్రతినిధి// తిరుమలగిరి: -రెవిన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మండలంలోని తొండ రెవెన్యూ గ్రామ పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా అదన కలెక్టర్ (రెవిన్యూ ) పి రాంబాబు ఆకస్మికంగా సందర్శించినారు. రెవెన్యూ సదస్సు నందు రైతులు పెండింగ్ భూ సమస్యలపై తగిన ఆధారాలతో ప్రభుత్వం నిర్దేశించిన నమూనా లో దరఖాస్తులు సమర్పించి సహకరించాలని కోరినారు. రైతులు సమర్పించిన దరఖాస్తులపై పూర్తిస్థాయి విచారణ జరిగిన అనంతరం రెవెన్యూ సిబ్బంది తగు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. తొండ గ్రామంలోని రేషన్ షాపులను మరియు అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసినారు. ఈనెల 30వ తేదీ వరకు రేషన్ షాపుల యందు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని



తెలిపినారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం అమ్ముకుంటున్నట్లు తెలిస్తే అట్టి లబ్ధిదారుల యొక్క రేషన్ కార్డు రద్దు చేయబడుతుందని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ బి హరి ప్రసాద్, డిటి జాన్ మహమ్మద్, ఆర్ఐలు జార్జి రెడ్డి, సుజిత్ రెడ్డి మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై అవగాహన

పాములపాడు (మనప్రజాప్రతినిధి) :పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామ సచివాలయాల పరిధిలో కిషోరి వికాసం -వేసవి సెలవుల ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా కిషోర బాల బాలికలతో, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాత శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై, బాలల హక్కులు, బాలల అక్రమ రవాణా, బాలికలకు రక్తహీనత రాకుండా పోషకాహారం తీసుకోవాలని, పలు అంశాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు, అవగాహన ర్యాలీకి, మరియు యోగా శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు తల్లిదండ్రులు ఎవరు కూడా బలవంతంగా పెళ్లిళ్లు చేయకూడదని, ఇది చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్య వివాహాల నివారణ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, కౌమార సంక్షేమంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం అని అన్నారు. పిల్లల ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం మరియు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారి ఉన్నత విద్యకు మద్దతు ఇవ్వడం, ఆశయాల సాధనకు అండగా నిలబడడం,ఇంట్లో, సమాజంలో సురక్షితమైన వాతావరణం కల్పించడంలో తల్లిదండ్రుల కీలక పాత్ర గురించి అవగాహన కల్పించారు. ప్రతి కౌమార బాలికలకు ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి ఈ



-ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి
-వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ

శిక్షణా కార్యక్రమంలో గ్రామాలలోని బాలికలు, తల్లులు తప్పక పాల్గొని, బాల్య వివాహాలకు నిర్మూలనకు, బాలల విద్య హక్కుల కోసం మనమందరం కృషీ చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ బాను బి, హెల్త్ సిబ్బంది సి హెచ్ ఓ- ఎం.నాగ భారతి, హెచ్ ఏ(ఫిమేల్) బి.రమణమ్మ, ఆశ వర్కర్లు ఎస్. రమాదేవి, టి.విజయమ్మ, కే.మల్లేశ్వరి బాయి, బి.జయంతి, ఎస్తేర్ రాణి,అంగన్వాడీ కార్యకర్తలు బి.మహాలక్ష్మి, ఎం. నాగమణి బాయి, కే.పద్మావతమ్మ, డి.రహమత్ బి, ఎం.భాగ్యలక్ష్మి, కె. వెంకటేశ్వరమ్మ,, కిశోర బాలికలు, వారి తల్లులు పాల్గొన్నారు